**సెప్టెంబర్ 07, 2018**

**బ్యాంక్ అఫ్ ఇండియా పై, భారతీయ రిజర్వ్ బ్యాంకు జరిమానా విధింపు**

భారతీయ రిజర్వ్ బ్యాంకు (ఆర్.బి.ఐ) ఫ్రాడ్ - వర్గీకరణ మరియు రిపోర్టింగ్ కోసం మాస్టర్ సర్క్యులర్ ద్వారా జారీ చేసిన నిబంధనలు / ఆదేశాలు పాటించనందుకు, బ్యాంక్ అఫ్ ఇండియా పై, ఆగష్టు 30, 2018 న ₹ 10 మిలియన్ జరిమానా విధించింది. ఈ జరిమానా బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 లోని సెక్షన్ 46(4)(i) తో కలిపి సెక్షన్ 47A(1)(c) లో భారతీయ రిజర్వ్ బ్యాంకు కు ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకొని, కొన్ని ఖాతాలలో జరిగిన మోసపూరిత కార్యకలాపాలాల నివేదిక సమర్పించడంలో జరిగిన జాప్యానికి, జరీమానా విధించడమైనది.

**అనిరుద్ధ డి జాదవ్**

**పత్రికా ప్రకటన: 2018-2019/583**

**అసిస్టెంట్ మేనేజర్**